WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

25-2-2025

# విద్యార్థులు ఆసక్తి అలవర్చుకోవాలి

- 10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల
- సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి  విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి
- పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

05





# నువ్వా... నేనా

## హెూరా హెూరిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీపై ఉత్కంఠ..
- సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి తీవ్ర పోటీ
- శ్రీపాల్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు..
- బరిలో 19 మంది అభ్యర్థులు ..
- నలుగురి నడుమే గట్టి పోరు
- మొత్తం 27,797 మంది ఉపాధ్యాయ ఓటర్లు ..
- 27 న ఎన్నికలు

09

ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ దూరంగా ఉండటం.... బీజేపీ అభ్యర్థిని నిలపడంతో ఈ ఎన్నిక చర్చనీయాంసం అయింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్‌లోని మొత్తం 12 జిల్లాలలో 27,797 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు.



07

# గ్రామాల్లో ఆధ్యాత్మికతకు ప్రతీకలు దేవాలయాలు

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

ధార్మికతకు ప్రతీకలుగా నిలిచే దేవాల యాలు గ్రామీణ జీవితానికి ఆధారస్తంభాలుగా ఉంటాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఆలయాలు కీలకపాత్ర పోషిస్తూ భక్తి భావాన్ని పెంపొందించేందుకు, సమాజం సత్సంగతి వైపు దారి చూపేం దుకు సహాయపడతాయని పేర్కొన్నారు. కామేపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఆంజనేయస్వామి, ముత్యా లమ్మ తల్లి బొడ్రాయి నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.




# ప్రాజెక్ట్ పనుల్లో జాప్యం వద్దు

## సీతారామ ప్రాజెక్ట్ పనులను పరిశీలన

### ప్రాజెక్ట్ పనులను స్వయంగా పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, మహా

పూసుగూడెం సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్, డెలివరీ పాయింట్, కెనాల్ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పరిశీలించారు. ములకలపల్లి మండలంలో ప్రాజెక్ట్ అభివృద్ధి దశను గుర్తించి, పనుల వేగాన్ని పెంచేలా అధికారులకు సూచనలు అందించారు.



04

# ఇంటర్ లింకింగ్ విద్యుత్తు లైన్ ప్రారంభం

## మధిర, బోనకల్ మండలాలకు నిరంతర విద్యుత్ సరఫరా

- మోటమర్రి టాపింగ్ నుండి సిరిపురం వరకు కొత్త లైన్
- 25 లక్షల వ్యయంతో రెండున్నర కిలోమీటర్ల విద్యుత్ లైన్
- విద్యుత్ అంతరాయాన్ని నివారించే కీలక ప్రాజెక్టు
- ఖమ్మం సర్కిల్ ఎస్ఈ చేతుల మీదుగా ప్రారంభం

**మధిర - మహా:** మధిర నియోజకవర్గంలోని మధిర, బోనకల్ మండల ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీయుత భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బోనకల్ మండలంలోని మోటమర్రి టాపింగ్ నుంచి సిరిపురం సబ్ స్టేషన్ వరకు రెండున్నర కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ లైన్ నిర్మాణాన్ని విద్యుత్ శాఖ పూర్తిచేసింది.



### 25 లక్షల రూపాయలతో విద్యుత్ లైన్ నిర్మాణం

ఈ ప్రాజెక్టును మొత్తం 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. మధిర 132 కెవి సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా విద్యుత్ అందించే విధంగా ఈ లైన్‌ను ఏర్పాటు చేశారు. పెద్దగోపతి నుంచి ప్రత్యక్షంగా బోనకల్ మీదుగా సిరిపురం వరకు విద్యుత్ సరఫరా చేయడం ద్వారా స్థానిక ప్రజలకు నిరంతర విద్యుత్ అందుబాటులోకి వచ్చింది.

### ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యం

ఈ ఇంటర్ లింకింగ్ విద్యుత్ లైన్ ద్వారా బోనకల్, మధిర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. సాంకేతిక లోపాలు, రక్షణ చర్యల కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు, కొత్త లైన్ ద్వారా ప్రత్యామ్నాయంగా విద్యుత్ అందించగలుగుతారు. దీని ద్వారా విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ లభించనుంది.

### ఖమ్మం సర్కిల్ ఎస్ఈ చేతుల మీదుగా ప్రారంభం

కొత్త విద్యుత్ లైన్‌ను ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఏ. సురేంద్ర సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడీఈ ఎం. అనురాధ, మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైథిలి తదితర అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో క్రీడా దినోత్సవం



**చర్ల, మహా:** చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ నరేంద్ర ఆధ్వర్యంలో కళాశాల వీడ్కోలు మరియు క్రీడా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతి ప్రధానోత్సవం చేసారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మార్చి నెలలో జరగబోయే పబ్లిక్ ఎగ్జామ్స్ లో అందరూ బాగా పరీక్షలు రాసి ,అధిక మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు మరియు చర్ల మండలానికి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు.

## అలరించిన వీడ్కోలు వేడుక



**బోనకల్ ,ఫిబ్రవరి 24 ,మహా:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు రానున్న ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కావాలని మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచిపేరు తేవాలని, క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు.అదేవిధంగా అధ్యాపక, అధ్యాపకేతర సభ్యులందరూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన ఏడునూతుల రామకోటేశ్వరరావు సరోజిని దంపతులు బోనకల్ కళాశాలలో వివిధ గ్రూపుల లో చదువుతూ పబ్లిక్ పరీక్షల లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థుల కు నగదు పురస్కారాలు అందిస్తున్నారు.ఈ సంవత్సరం కూడా ఎంపీసీ బైపీసీ, సీఈసీ హెచ్ఈసి గ్రూపులలో మొదటి స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థుల కు రెండువేల రూపాయలు,చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన విద్యార్థులలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి ఐదువేల రూపాయల నగదు బహుమతులను అందించారు. ఆదంపతులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది తమ ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకలో విద్యార్థులు తమ ఆటపాటలతో అందరినీ అలరించారు.

## ఇందిరమ్మ పథకంలో సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లి, మహా:** ఇందిరమ్మ పథకమును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ శాఖఈఈ శ్రీనివాస్ కోరారు. సోమవారం కారేపల్లి మండలం కొత్త తండ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద కొత్త తండ గ్రామం లోని అర్హత గల కుటుంబానికి ఒకరికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రూ. 5 లక్షలతో ఇల్లు ఎలా నిర్మించుకోవచ్చో పూర్తి వివరాలతో తెలియజేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరిపే స్థలాన్ని అధికారులు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ జీపీ కార్యదర్శి హరి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత కారంపుడి సూర్యనారాయణ మృతి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గాంధీనగర్ సిపిఎం సీనియర్ నాయకులు కారంపూడి సూర్యనారాయణ(55) గుండెపోటుతో సోమవారం ఖమ్మంలో ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని గాంధీనగర్ తీసుకువచ్చారు. సూర్యనారాయణ మృతదేహం పై పార్టీ జెండాను కప్పి నివాళ్లు అర్పించారు. మృతునికి భార్య పద్మ, నలుగురు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల నాయకులు వజ్జా రామారావు, కేసగాని ఉపేందర్, ఏన్కూరు మండల పార్టీ నాయకులు గుడ్ల వెంకటేశ్వర్లు , పుల్లూరు వెంకటేశ్వర్లు.గాంధీనగర్ శాఖ కార్యదర్శి ఈసం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కేసాగాని రామ్మూర్తి, గ్రామపెద్దలు ఎరిపోతు ముత్యం, కర్నాటి సీతారాములు, సింగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ముక్కాపాటి నాగేశ్వరరావు గుండె పోటుతో మృతి



**బోనకల్, ఫిబ్రవరి 24, మహా:** మండలం గార్లపాడు గ్రామం సిపిఎం సీనియర్ నాయకులు ముక్కాపాటి నాగేశ్వరరావు గుండె పోటుతో సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు,నాగేశ్వరరావు పార్థివ దేహాన్ని సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరం, మండల కార్యదర్శి కిల్లారి సురేష్ ,మండల సిపిఎం నాయకులు,గార్లపాడు గ్రామ నాయకులు మొక్కపాటి నాగేశ్వరరావు మృతికి సంతాపం తెలియజేసి ఘనంగా జోహార్లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి పట్టంకడుదాం

**మధిర ఫిబ్రవరి 24 మహా:** ఈనెల 27న జరగబోయే నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం, ఇతర ఉపాధ్యాయ సంఘాల మద్దత్తు తో భారతీయ జనతాపార్టీ అభ్యర్థి గా పులి సరోత్తం రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత తో ఓటు వెయ్యాలని సోమవారం మధిర లో ఉపాధ్యాయుకు బీజేపీ నాయుకులు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు మాట్లాడుతూ టీచర్స్ సంక్షేమానికి సరోత్తం రెడ్డి కృషి చేస్తారని, తెలంగాణ లో గత ప్రభుత్వ బిఆర్ఎస్ మరియు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో ఉపాధ్యాయులును మోసం చేస్తున్నారని అన్నారు.దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం విద్యావ్యవస్థలో మెరుగైన విద్య విధానం మరియు విద్యావ్యవస్థలో సాకేతిక పరమైన మార్పులు,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవో ఉపాధ్యాయులుకు ఆందోళన గురిచేశాయన్నారు.

FOLLOW: @ANNTELUGU
25-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డిఎస్పీ రెహమాన్ సూచనలతో కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. లైసెన్సులు లేకుండా ఆటోలను నడుపుతున్న రామవరం, సూపర్ బజార్,లక్ష్మీదేవిపల్లి,సుజాతనగర్ అడ్డాలకు చెందిన ఐదుగురు డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో లెర్నింగ్ లైసెన్స్ లను ఇప్పించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ తెలిపారు.డ్రైవింగ్ లైసెన్సులు పొందడానికి అర్హతలు కలిగి ఉండి లైసెన్సులు తీసుకోకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



## విద్యార్థుల కనీస సామర్థ్యాల పెంపు కోసం ఏఐ విద్య

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మహా:** ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో చదువుతున్న విద్యార్థులలో కనీస అభ్యర్థన సామార్థ్యాలను పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య ను ప్రవేశపెట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం డీఈవో చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..1 వ తరగతి నుంచి 5 వరకు ఈ విద్య ను అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ ను ఇచ్చేందుకు ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ను కూడ అందించినట్లు తెలిపారు. తొలి విడతగా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 12 పాఠశాలలో ఈ విద్య ను పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పాఠశాలకు ఇంటర్నెట్ సౌకర్యం తో పాటు ఐదు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు "తెలిపారు. ప్రతీ విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్.యం. గోపగాని రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బీ.నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

**నేలకొండపల్లి,ఫిబ్రవరి 24 మహా:** మండలం లో జరుగుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం జరిగిన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం లోని అన్ని గ్రామాలలో జరిగే పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రానున్న వేసవి లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎండదెబ్బకు గురి కాకుండా వారిని చైతన్యం చేయాలని సూచించారు. ప్రజాపాలన లో వచ్చిన ఫిర్యాదుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాల్సినవి ఉంటే వెంటనే చేయగలరని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శివ, వైద్యాధికారులు డాక్టర్. శ్రావణ్ కుమార్, డాక్టర్. గీత, వివిధ శాఖల అధికారులు కె. రామారావు, పి. భాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆ కాలేజీలో ఒక్క రోజుకు 15వేలు

## విద్యార్థుల రక్షణ లేని కాలేజీని రద్దు చేయండి

## శ్రీ చైతన్య ఆగడాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఖమ్మం, ఫిబ్రవరి -24:మహా:** శ్రీ చైతన్య కళాశాలపై జిల్లా కలెక్టర్ కు వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయి. కళాశాలలో జరుగుతున్న ఆగడాలను అరికట్టాలని కొందరు ఫిర్యాదు చేస్తే మరి కొందరు ఆ కళాశాలని రద్దు చేయాలని కలెక్టర్కు వినతి పత్రాలు అందజేస్తున్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన షేక్ అసీఫ్, తన కుమారుడు షేక్ సూరజ్ ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో చేర్పించి అనారోగ్య కారణంగా ఒక రోజులోనే ఇంటికి తిరిగి తీసుకొని వచ్చామని, కళాశాల వారు ఒక్క రోజుకు 15,500 ఫీజు కట్ చేసుకున్నారని, తనకు తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కార్పొరేటర్ కళాశాలపై ప్రధానంగా శ్రీ చైతన్య కళాశాలలో జరుగుతున్న అక్రమాలను, విద్యార్థులకు రక్షణ లేదు తీరును కలెక్టర్కు వివరించారు. తక్షణమే ఆ కళాశాల ను రద్దు చేయాలని వింత పత్రం సమర్పించారు. ఎందుకు సంబంధించిన వినతి పత్రాలపై స్పందించిన జిల్లా పి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశించారు. అదలా ఉండగా మధిర ప్రాంతానికి చెందిన కాటారపు జయరాజు తన కుమార్తె ఇంటర్ చదువుతుందని జనన ధృవీకరణ పత్రం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నానని, తన కుమార్తెకి త్వరగా బర్త్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొర్సా ప్రభాకర్ తాము 1985 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, 2022 లో తమకు మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఆర్వోఎఫ్ఆర్ సర్వే వచ్చిందని, పట్టాదారు పాసు పుస్తకం మాత్రం ఒక ఎకరం 6 గుంటలకు మాత్రమే వచ్చిందని, మిగిలిన రెండు ఎకరాల మూడు గంటల భూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ పెనుబల్లికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను మంగళవారం సాయంత్రం లోగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ. అరుణ పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లు తొలిగించిన వారిని సస్పెండ్ చేయాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మహా:** తమ రేషన్ కార్డులను అక్రమంగా తొలిగించారని...వారి ని సస్పెండ్ చేయాలని బాధితులు తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో మల్లేబోయిన రాధిక మరియు బాలిన పుష్ప ల కుటుంబాలకు చెందిన రేషన్ కార్డులను అక్రమంగా తొలిగించారని సోమవారం తహశీల్దార్ మాణిక్యరావు తో వాగ్వివాదం కు దిగారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా...ఎవరూ దరఖాస్తు చేయకుండా రేషన్ కార్డులను ఎందుకు తొలిగించారో..ఎవరూ తొలిగించారో సమగ్ర విచారణ నిర్వహించి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు లేకపోవటంతో మా పిల్లలకు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా ఉందని అగ్రహాం వ్యక్తం చేశారు. బాధ్యుల పై చర్యలు తీసుకునే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని బీష్మించుకున్నారు. పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు పాల్గొన్నారు.





# ప్రాజెక్ట్ పనుల్లో జాప్యం వద్దు

## సీతారామ ప్రాజెక్ట్ పనులను పరిశీలన

- పంప్ హౌస్, కెనాల్ పనులపై సమీక్ష
- ప్రాజెక్ట్ ప్రగతి, నీటి విడుదలపై అధికారులతో చర్చ
- ప్రాజెక్ట్ పనులను స్వయంగా పరిశీలించిన మంత్రి తుమ్మల

పూసుగూడెం సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్, డెలివరీ పాయింట్, కెనాల్ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పరిశీలించారు. ములకలపల్లి మండలంలో ప్రాజెక్ట్ అభివృద్ధి దశను గుర్తించి, పనుల వేగాన్ని పెంచేలా అధికారులకు సూచనలు అందించారు.

ఖమ్మం, మహా

**నీటి విడుదలపై సమగ్రంగా సమీక్ష**

ప్రాజెక్ట్ ద్వారా అందుబాటులోకి వచ్చే నీటి వినియోగంపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత నీటి నిల్వలు, రైతులకు సరఫరా, కాలువల నిర్వహణ తదితర అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని, రైతులకు కష్టాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రైతులకు సమయానికి నీటి అందుబాటు లక్ష్యం**

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పనుల్లో జాప్యం వద్దని, వేగవంతం చేయాలని ఆదేశం**

ప్రాజెక్ట్ పనుల్లో ఎలాంటి జాప్యం జరుగకుండా నిరంతరం పర్యవేక్షణ జరిపి, నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైన రిసోర్సులు సమకూర్చి, వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని, ప్రాజెక్ట్ పనుల వేగవంతం ద్వారా ఈ ప్రాంత రైతులకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# నగర అభివృద్ధికి అధికారుల చొరవ




ఖమ్మం , ఫిబ్రవరి 24 , మహా: ఖమ్మం నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ పరిశుభ్రత, శానిటేషన్ పర్యవేక్షణ, భద్రతా చర్యలపై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్య అధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రామాణికంగా పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కమిషనర్ స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు అందాయి. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కమిషనర్ స్వయంగా స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. 60వ డివిజన్: రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ఇంజనీరింగ్ అధికారులకు తక్షణ చర్యల దిశగా సూచనలు ఇచ్చారు. 2వ డివిజన్: కొత్త ఎలక్ట్రిక్ పోల్స్ కోసం దరఖాస్తు అందగా, పరిసరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముస్తఫా నగర్: ఓ ఇంటికి రెండు టాక్స్ లు వచ్చే సమస్యను వెంటనే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారిని నియమించారు. దివ్యాంగుల ఉపాధి: ఒక దివ్యాంగుడు ఉపాధి కోసం చేసిన వినతిని సానుకూలంగా పరిశీలించి, అతనికి టీఎల్ఎఫ్ సహాయంతో జిరాక్స్ షాప్ ఏర్పాటుకు టీఎంసీ అధికారులను ఆదేశించారు. నగర పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే వారిపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యమని కమిషనర్ హెచ్చరించారు.

# మహా శివరాత్రి తీర్థాల జాతరకు ట్రాఫిక్ నియంత్రణ

**ఖమ్మం - మహా:** మహా శివరాత్రి సందర్భంగా ఖమ్మం జిల్లాలో తీర్థాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవ్వనున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నిర్ణయించింది. వాహనాల పార్కింగ్, రవాణా మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి వివరాలను భక్తులకు తెలియజేస్తూ, అనుసరించాల్సిన మార్గదర్శకాలను ప్రకటించింది. ఖమ్మం పట్టణం వైపు నుంచి వాహనాలతో వచ్చే భక్తులు దానవాయిగూడెం, రామన్నపేట, కామాంచికల్ మీదుగా ప్రయాణించి, కామాంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జ్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు నిలిపివేయాలి. ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో నిలిపివేయవచ్చు. ట్రాక్టర్లు, లారీలు కామంచికల్ %-% పాటివారి గూడెం %-% జాన్బాద్ తండా మార్గంలో ప్రయాణించి, కామంచికల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలలో నిలిపివేయాల్సి ఉంటుంది. డోర్నకల్, పాపటిపల్లి మార్గం ద్వారా తీర్థాలకు వచ్చే భక్తులు కామాంచికల్ గ్రామానికి ముందుగా ఉన్న చెరువు వద్ద కుడివైపున గల జామయిల్ తోట పార్కింగ్ ప్రాంతంలో తమ వాహనాలను నిలిపివేయాలి. మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుంచి తీర్థాలకు వచ్చే భక్తులు తీర్థాల గ్రామ ప్రవేశద్వారంలో ఉన్న పార్కింగ్ ప్రాంతాలలో తమ వాహనాలను నిలిపి, అక్కడి నుంచి నడిచి వెళ్లాల్సి ఉంటుంది.కురవి, ములకలపల్లి వైపు నుండి తీర్థాల జాతరకు వచ్చే భక్తులు యంవి పాలెం, గుండాల తండా మార్గం ద్వారా తీర్థాలకు చేరుకోవచ్చు. ఈ మార్గంలో ఆటోలు, ట్రాక్టర్లకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. ఖమ్మం రూరల్ ప్రాంతాల నుండి పల్లెగూడెం, గోళ్ళపాడు మీదుగా ఆకేరు బ్రిడ్జి మార్గం ద్వారా భక్తులు తీర్థాలకు చేరుకోవచ్చు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే కారణంగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించారు. పార్కింగ్ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఎమర్జెన్సీ సేవల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్కులు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు కేటాయించి.

# ఐక్యంగా ఉందాం...రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడుదాం

**భద్రాద్రి కొత్తగూడెం,మహా :** రాష్ట్రంలో ఉన్న దళితులందరూ ఐక్య%శీ%గా ఉండి రిజర్వేషన్ల పెంపు కోసం కృషి చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.సోమవారం కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు.అశాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిపితే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, దళిత సమాజం ఈ కుట్రను గుర్తించాలన్నారు.కుల వివక్ష నుండి దళితులకు స్వాతంత్రం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రగానే తాము భావిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పార్టీలు, సంఘాలు మాల,మాదిగల మధ్య విభేదాలు సృష్టించి రిజర్వేషన్లను ఎత్తి వేయించేలా చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మాల,మాదిగలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై అత్యుత్సాహం మానుకొని పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల తరహా ఎస్సీల రిజర్వేషన్ ను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ శాతాన్ని పెంచుకోవడానికి ఎస్సీలలోనే అన్ని కులాలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,నాయకులు జెట్టి మోహన్,జెంజర్ల కృష్ణమూర్తి ( జె కె ), దాసరి అశోక్,కేడం రాము, సృజన్, పురుషోత్తం, రాధారాపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ నీటి కోసం రోడ్డెక్కిన రైతులు



**బోనకల్, ఫిబ్రవరి 24, మహా:** సాగర్ నీటిని నమ్ముకొని కలకోట మైనర్ పరిధిలోని నారాయణపురం గ్రామ పరిసర ప్రాంత రైతులు తమ భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. మొక్కజొన్న పంటలకు నీరు అందించేందుకు ఎన్ఎస్పి అధికారులు వారబంది పెట్టుటవలన చివర ఉన్న మొక్కజొన్న పంటలకు నీరు అందక తమ పంటలు ఎండిపోతున్నాయనీ ఎన్ఎస్పి అధికారులు వెంటనే స్పందించి వారబంధి ఎత్తివేసి చివరి భూములకు సాగునీరు అందించాలని మండల కేంద్రంలోని ఎస్బిఐ సమీపంలోని జగ్గయ్యపేట వైరా ప్రధాన రహదారిపై రైతులు రోడ్డుపై కూర్చొని నిరసన తెలియజేశారు. రైతులు నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ తమ మద్దతును తెలియజేస్తూ వారికి అండగా సిపిఎం పార్టీ రైతు సంఘం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు, మండల పార్టీ కార్యదర్శి కిలారు సురేష్, దొండపాటి నాగేశ్వర రావు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు వారబంధి లేకుండా పూర్తిస్థాయిలో నీటిని అందించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎన్ఎస్పి అధికారులు రైతులు నిర్వహిస్తున్న ధర్నా వద్దకు వచ్చి నారాయణపురం గ్రామ పరిసర ప్రాంత చివరి పంట పొలాలకు సాగర్ నీళ్లు ఇబ్బందులేకుండా అందిస్తామని హామీ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించుకున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘంనాయకులు కూచిపూడి మురళి, కోట నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, గిరిజన సంఘం నాయకులు గుగులోతు నరేష్, నారాయణపురం గ్రామ రైతులు మొండితోక వెంకటరత్నం, కొత్త నాగేశ్వరావు, మన్నేపల్లి వెంకటేశ్ రావు, దైవాదినం, గింజ్జుపల్లి గోపాలకృష్ణ, గూడేల్లి లక్ష్మణరావు, ముప్పారపు సత్యనారాయణ ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుక నర్సిరెడ్డిని గెలిపించండి




**ఇల్లెందు, మహా:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజ కవర్గంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి ఉపాధ్యా యుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. సోమవారం పట్టణం లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో టి పి టి ఎఫ్ నాయకులతో కలిసి మాట్లాడుతూఅవినీతిప రులకు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలన్నారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అందువల్ల ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పిఈటిలు సహా వేలాది మంది ఉపాధ్యా యులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు.గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యుయస్పీసి ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాడామని, అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నామని, అయినా ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని లేకపోతే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# బంజారాల మార్గదర్శకుడు సంత్ సేవలాల్



**ఇల్లెందు ఫిబ్రవరి 24, మహా:** జాతీయ స్థాయిలో బంజారాల కు మార్గ దర్శకుడు శ్రీ సంత్ సేవలాల్ అని మహబూబ్ బాద్ ఏం పి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య లు అన్నారు. సోమవారం సంత్ సేవలాల్ జయంతి ముగింపు ఉత్సవాలు జె కే సింగరేణి గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు గోవింద్ సెంటర్ నుండి బంజారా సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ లబాడ జాతి కాకుండా,అన్ని కులాలు సంత్ సేవలాల్ ఇచ్చిన సందేశం తో మద్యం,మాసం తినకుండా తాము ఉండే ప్రాంతాలు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆక్షాంచిన మహాను బావుడు సంత్ సేవలాల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సేవలాల్ ఆల్ ఇండియా,గురు భోజ్య మహరాజ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూక్య రాంబాబు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ డి వెంకటేశ్వ రావు,పులి.సైదులు, దల్ సింగ్ నాయక్, బానోత్ సుజాత, మంగీలాల్,మెట్ల కృష్ణ బంజారా సంఘం నాయకులు,పాల్గొన్నారు.



# ఆసక్తి అలవర్చుకోవాలి

**10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి**

- రాబోయే నెల రోజుల పాటు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలి
- విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి
- పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ఖమ్మం, మహా:** నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని, ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు.రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాల లో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆధ్వర్యంలో ఆటో లకు స్టిక్కరింగ్



**ఇల్లెందు అర్బన్ ఫిబ్రవరి 24, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని 420 ఆటోలకు జిల్లా ఎస్పీ సార్ ఆదేశాల మేరకు కొత్త స్టిక్కరింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి ఆటో డ్రైవర్ కు కొత్త నెంబర్ తో పాటు డ్రైవర్ ఓనర్ వివరములు బండి నెంబర్ తో పాటు అన్ని నోట్ చేయడం జరిగిందనీ వారికి ప్రతి అడ్డా నుండి సీరియల్ ఇవ్వడం జరిగింది ఆటో కి ఇచ్చిన కొత్త నెంబర్ జిల్లాలో ఎక్కడ తిరిగినా గఈ నెంబర్ ని మనం ఈజీగా ఐడెంటిఫై చేసి గుర్తించగలమని, ప్రతి ఒక్క ఆటో డ్రైవరు కొత్త స్టిక్కర్ను ధరించాలని డి ఎస్ పి చంద్ర భాను,ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
25-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు




- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్
- బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం
- ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఫిబ్రవరి 24 మహా :** ఫిబ్రవరి 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎంసీసీ, టీం సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలి



**ఖమ్మం, మహా:** రాబోయే ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 72, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 97 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 6వ తారీఖున ఒక సెట్,10వ తారీఖున రెండవ సెట్ ప్రశ్నా పత్రాలు జిల్లాకు వస్తాయని, వీటిని ట్రెజరీ రూమ్ లో భద్రపరిచి, జిల్లాలో 6 రూట్ లలో ప్రశ్నా పత్రాల తరలింపు ఉంటుందని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 6 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో సిట్టింగ్స్ స్క్వాడ్ ఉంటుందని, వీరందరికీ స్పష్టమైన ఆర్డర్స్ అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను రవాణా శాఖ అధికారి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద స్థానిక సంస్థల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.పి.ఓ. ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఆర్టిసి, విద్యుత్, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, పోలీస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీఏ శ్రీనివాస్‌కు నివాళులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మహా:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ మృతి పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. సోమవారం శ్రీనివాస్ మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు అందించిన సేవల గురించి వివరించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు, సూరేపల్లి రామారావు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు

**ఖమ్మం-మహా:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపారరంగంగా మారిపోయింది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల భవిష్యత్తును లాభదోపిడికి గురి చేస్తున్నాయి. ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపార సాధనంగా మార్చుకున్న నారాయణ, శ్రీ చైతన్య తదితర విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి. డి. ఎస్. యూ డిమాండ్ చేసింది. ఖమ్మం జిల్లాలో పి. డి. ఎస్. యూ ఆధ్వర్యంలో నారాయణ కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించగా, ఈ సందర్భంగా విద్యా వ్యవస్థలో జరుగుతున్న దుర్వినియోగంపై విద్యార్థి సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య వంటి



కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పి. డి. ఎస్. యూ (ప్రజాతంత్ర విద్యార్థి సంఘం) డిమాండ్ చేసింది. ఈ నిరసనలో భాగంగా పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణ కాలేజీ వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. వారు పేర్కొన్న ప్రకారం, "రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపార రూపం దాల్చింది. మోడల్ స్కూల్స్, ఈ-టెక్నో, ఫౌండేషన్, ఐఐటి, మెడిసిన్, సివిల్స్ లాంటి పేర్లతో విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. సంబంధిత విద్యాశాఖ అధికారులు ఈ అక్రమాలపై చర్యలు తీసుకోకుండా నిశ్శబ్దంగా ఉండటం విచారకరం" అన్నారు. ధర్నాలో పాల్గొన్న విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, "కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు, శుభ్రమైన వాష్‌రూమ్‌లు, సరైన తరగతి గదులు, ఫ్యాన్‌లు, వెలుతురు వంటివి ఏర్పాటు చేయకుండా, దారుణ పరిస్థితుల్లో విద్యనందిస్తున్నారు. వీటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు వినయ్, సాధిక్, యశ్వంత్, నసీర్, అశోక్, అన్వేష్, గణేష్, మహేష్, రాజేష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
25-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# గ్రామాల్లో ఆధ్యాత్మికతకు ప్రతీకలు దేవాలయాలు

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి - మహా:** ధార్మికతకు ప్రతీకలుగా నిలిచే దేవాలయాలు గ్రామీణ జీవితానికి ఆధారస్తంభాలుగా ఉంటాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఆలయాలు కీలకపాత్ర పోషిస్తూ భక్తి భావాన్ని పెంపొందించేందుకు, సమాజం సత్సంగతి వైపు దారి చూపేందుకు సహాయపడతాయని పేర్కొన్నారు. కామేపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.

### దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు

గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రజల మనోనిబ్బరాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఆలయాలు మతపరమైన కార్యకలాపాలతో పాటు, గ్రామస్థుల అభివృద్ధికి కీలక భూమికను పోషిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో సద్గుణాలను వ్యాపింపజేసే కేంద్రాలుగా మారే ఆలయాలు, గ్రామస్తులకు ఆధ్యాత్మికతను ప్రేరేపించడంతో పాటు, వారి జీవన విధానాన్ని పాజిటివ్ మార్గంలో ప్రేరేపించేవని వివరించారు. మనిషి జీవితంలో భక్తి భావం ప్రధానమని, అది వ్యక్తిగతంగా మాత్రమే కాక సమాజంలోనూ మానవ సంబంధాలను బలోపేతం చేయడంలో కీలకంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవాలయాల ద్వారా గ్రామ సమాజం ఐక్యత, సహకారాన్ని పెంచుకుని, సమాజ అభివృద్ధిలో ముందడుగు వేయగలదని సూచించారు. ముత్యాలమ్మ తల్లి ఆలయం గ్రామానికి శుభసూచకంగా, భక్తులకు మనోధైర్యాన్ని అందించేలా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

### రైతులకు దేవాలయాల శుభప్రభావం

ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి చెందినంత మాత్రాన, గ్రామానికి కొత్త శక్తిని ప్రసాదిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తుల జీవన విధానం ఆరోగ్యవంతంగా ఉండేందుకు, రైతులకు మంచి పంటలు పండేందుకు, గ్రామంలోని ప్రజలు ఐక్యంగా ఉండేందుకు ఆలయాల నిర్మాణం దోహదపడు తుందని వివరించారు. నూతనంగా నిర్మించనున్న ఆలయాలు గ్రామ సమగ్ర అభివృద్ధికి, ప్రజల మనోస్థై ర్యాన్ని పెంచడానికి, వారి ఆధ్యాత్మిక చైతన్యాన్ని ఉద్దీపింపజేయడానికి సహాయపడతా యని తెలిపారు.

### ఘనంగా భూవి పూజ కార్యక్రమం

ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావంతో వేడుకను జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, నాయకులు రెడబోతు గోపి రెడ్డి, తోటకూరి శివయ్య, నల్లమోతు లక్ష్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణి తీరుకు నిరసనగా 15వ రోజు రిలే నిరాహార దీక్ష



**సత్తుపల్లి, ఫిబ్రవరి 24: మహా:** సింగరేణి బొగ్గు రవాణాలో భాగంగా ఏర్పాటుచేసిన శైలో బంకర్ (రైలు బోగీలో నింపే యంత్రం) విడుదల చేస్తున్న కాలుష్యం బారి నుండి తమను రక్షించాలని పరిసర ప్రాంతమైన అంబేద్కర్ నగర్ బీ.సీ కాలనీ వాసులు చేపట్టిన నిరాహార దీక్ష 15వ రోజుకు చేరింది.ఈ కార్యక్రమానికి వెంగళ ఆనందరావు మధిర నియోజకవర్గ సి.పి.ఐ (డి.ఎ.పి.ఎస్) జిల్లా కన్వీనర్, తడికమళ్ళ యోబు (డి.ఎ.పి.ఎస్) సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా కాలనీవాసులు తమ పని పాటలు వదిలేసి కాలుష్యం నుండి విముక్తి పొందడమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ధర్నాకు సింగరేణి అధికారుల స్పందన లేకపోవడం దురదృష్టకరమని, దేశ ప్రయోజనాలకు తమ బ్రతుకుతెరువునిచ్చే భూములను సైతం త్యాగం చేసిన గ్రామ ప్రజలపై ప్రభుత్వ తీరు సరికాదని, కాలనీ ప్రజలు పిట్టల రాలిపోతున్న సింగరేణి యాజమాన్యం అంటి ముట్టనట్టు వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్ష కమిటీ సభ్యులు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన చేస్తున్నప్పుడు మా కాలనీ వాసుల న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించాలని లేకుంటే నిరసన కార్యక్రమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. పోలీసుల సహకారంతో మాపై దౌర్జన్యాలకు పాల్పడితే ప్రాణ త్యాగాలకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. తమ కాలనీలో మరో ప్రాణ నష్టం జరగకముందే సింగరేణి యాజమాన్యం ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, కడారి మదీనా, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభుదాసు, కొండ నాగరత్నం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజిని చంద్రం , పాలకుర్తి ప్రభాకర్, రామాల నాగమణి, తాళ్ల కమలమ్మ, చల్లా ఏసమ్మ, మారోజు నాగరాజు, పాలకుర్తి ప్రవీణ్, మరియు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించండి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మహా:** ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఐక్యవేదిక నాయకులు మందడపు శ్రీనివాసరావు, తొర్తి గురవయ్య, బానోత్ రామారావు, తేజావత్ గోవిందరావు ఒక ప్రకటనలో కోరారు. నర్సిరెడ్డి గెలిస్తే ఉపాధ్యాయులు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. గత ఆరేళ్లుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా నర్సిరెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేశారన్నారు. నర్సిరెడ్డి చొరవతోనే టెట్ సమస్య పరిష్కారం అయిందన్నారు. పండిట్ పీఈటీలతో పాటు వేలాదిమందికి బదిలీలు, ప్రమోషన్లు జరిగాయని తెలిపారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలకు, కళాశాలలకు మాత్రమే వినియోగించారని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లను మంజూరు చేయించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి యూఎస్పీఎస్సి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారాన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఐక్యవేదిక నాయకులు మందడపు శ్రీనివాసరావు, తొర్తి గురవయ్య, కట్ట పద్మ, రావెళ్ళ అరవింద్ కుమార్, బానోత్ రామారావు, తేజావత్ గోవిందరావు, జ్యోతి, నవాబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర-తెలంగాణ బోర్డర్‌లో భారీగా ఇసుక అక్రమ రవాణా

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 మహా:** ఆంధ్ర-తెలంగాణ బోర్డర్ లో భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఇష్టానుసారంగా మల్లారం మల్కాపురం, నుండి వల్లభి మంగాపురం మీదగా భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు సంబంధం లేనట్టుగా ఉంటున్నారని పలువురు పేర్కొంటున్నారు.. రెవిన్యూ అధికారుల పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా రోజుకు ఒక్కొక్క ట్రాక్టర్ 10 ట్రిప్పులు తోలుకుంటున్న పట్టించుకునే వారు లేరని అంటున్నారు. ఒక్కొక్క ట్రిప్పు 6వేల నుండి 8 వేల వరకు తోలుకుంటు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా సంబంధిత పై అధికారులు చర్యలు తీసుకొని పర్మిషన్ లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరారు...





# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ఇల్లెందు అర్బన్ ఫిబ్రవరి 24, మహా:** ఇల్లందు ఏరియాలోని వై.సీ.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏరియా సేవ అధ్యక్షురాలు వి.రమ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా సమితి సభ్యులు, సేవా ట్రైనర్స్, సింగరేణి మహిళా ఉద్యోగులు ఉద్యోగ కుటుంబ సభ్యులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు నిర్వహించడం జరుగుతుందని మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవ సెక్రటరీ సులక్షణ, ఇతర సేవా మెంబర్స్, ట్రైనర్స్ సింగరేణి స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
25-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడికి నేతాజీ వాకర్స్ చేయూత



**మణుగూరు ఫిబ్రవరి 24 , మహా:** జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు మణుగూరు నేతాజీ వాకర్స్ ఆర్థికంగా రూ.10వేలు చేయూత అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గత నెల జనవరి కేరళ కున్నాంకులంలో నిర్వహించిన అల్ ఇండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో గోల్డ్, లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పతకాలు సాధించాడు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేతాజీ వాకర్స్ టీమ్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి మణుగూరు లోని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ లోని ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామూర్తి సారధ్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి భద్రాద్రి జిల్లాకు, ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నేతాజీ వాకర్స్ ఎన్ విజయ భాస్కరరెడ్డి, రావులపల్లి రామమూర్తి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, సామ శ్రీనివాస రెడ్డి, కటకం సతీష్, వడ్డాణం రమేష్, మైత్రి శంకర్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత పద్మశాలి మహాసభను జయప్రదం చేయండి



**మణుగూరు, ఫిబ్రవరి 24 , మహా:** పద్మశాలి కుల బంధువులందరూ ఏకం కావాలని హైదరాబాదులో మార్చి 9న జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు పిలుపునిచ్చారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మణుగూరు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రామచంద్రరావు మాట్లాడుతూ, పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యతతో ఉంటూ మన హక్కులను కాపాడుకోవాలంటే చట్ట సభలలో మనం ఉండాలని, రాజకీయంగా ఎదగాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా యువ తరం బాపూజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. మార్చినెల 9న మహాసభకు సంబంధించి భారీగా కుల బాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం పద్మశాలీలకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై చర్చించారు. మార్చి 9న,ఆ 17వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8వ మహాసభ హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరుగు సభను జయప్రదం చేయాలని కోరారు.

## గుండెపోటుతో ఆశ వర్కర్ మృతి



**మణుగూరు,ఫిబ్రవరి 24 , మహా:** మణుగూరు మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ మద్దిశెట్టి సీతా కుమారి 50 సంవత్సరాలు రోజు లాగానే ఉదయం నిద్ర నుంచి లేచిన సీతాకుమారి కి గుండెల్లో నొప్పి రావడంతో గ్యాస్ నొప్పి అనుకొని టాబ్లెట్ వేసుకుంది అయినప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు పరీక్షించిన డాక్టర్లు అప్పటికే చనిపోయిందని నిర్ధారించారు గుండెపోటు వల్లనే మృతి చెందిందని తెలిపారు. మృతదేహాన్ని మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ శివకుమార్ పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు ఉన్నటువంటి గుండెపోటుతో ఆశా వర్కర్ శివకుమారి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి మృతురాలికి కూతురు కొడుకు భర్త ఉన్నారు.

## 13 మంది యస్బిఐటి విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 24, మహా:** ప్రముఖ నిర్మాణ సంస్థ యస్.ఎల్.ఎస్. బిల్డ్కాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడు తమ కళాశాల విద్యార్థులు 13 మంది ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. టెక్నాలజీలతో పాటు నిర్మాణ రంగంలో కూడా ఎన్నో ఆధునిక మార్పులు చోటుచేసుకున్నాయని కృష్ణ తెలిపారు. ప్రపంచ అభివృద్ధికి నిర్మాణాలు ఒక సంకేతమని వారు గుర్తు చేసారు. కోర్ బ్రాంచ్ మనుగడ కష్టమైన తరుణంలో కూడా తమ సివిల్ విద్యార్థులు ప్రతిభను కనబరచి ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగానికి గాను గుడ్లవల్లేరులో నిర్వహించిన పూల్డ్రైవ్క వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొనా తమ కళాశాల విద్యార్థులు ముందు స్థానంలో నిలబడగలిగారని వారు తెలిపారు.

# మల్టీ టాలెంటెడ్... లక్ష్మణ్ కుమార్

### పాటల రచయితగా రాణిస్తున్న ఏజెన్సీ కళాకారుడు

**చర్ల, మహా:** మల్టీ టాలెంటెడ్ గా లక్ష్మణ్ కుమార్ అందరి అభిమానాలను అందుకుంటున్నారు.ఏజెన్సీ ప్రాంతమైన చర్ల ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ కుమార్ పాటల రచయితగా రాణిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.భద్రాచలం పట్టణం సమీపంలోని ఎటపాకలో డా.పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ వేదికగా ఆ సంస్థ చైర్ పర్సన్ వి. వరలక్ష్మి ఆధ్వర్యంలో చిట్టే లలిత , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ శ్రీ కళావేదిక కమిటీ నిర్వహణ సారధ్యంలో శ్రీ శ్రీ కళావేదిక 144వ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్, గుర్రం జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ , భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు , ప్రముఖ పారిశ్రామికవేత్త పాకాల దుర్గా ప్రసాద్, తాళ్ళూరి పంచాక్షరయ్య , తిప్పన సిద్ధులు,ఐ.పి.ఎస్ అధికారిని ప్రీతం , గోళ్ళ భూపతిరావు , గాదె మాధవరెడ్డి , జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి , నందా బాలాజీరాజ్ , తులసీదాస్ , అతిథులు విచ్చేశారు. ఆవృతాలుగా కవులు కవితా గనాలు నిర్వహించి వారి ప్రతిభ పాటలను సభికులకు వినిపించారు. కార్యక్రమంలో కవులందరికీ శాలువా కప్పి, పూలదండలతో మెమెంటో సర్టిఫికేట్ తో సన్మానించారు.



చర్ల మండలానికి చెందిన లక్ష్మణ్ కుమార్ ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీ కళావేదిక 144 వ జాతీయ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కత్తిమండ ప్రతాప్ మరియు పంచాక్షరయ్య చేతుల మీదుగా పాకాల దుర్గాప్రసాద్, గాదె మాధవరెడ్డి, పార్థసారథి, పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్పర్సన్ వరలక్ష్మి సమక్షంలో ప్రముఖ రచయిత ,లిరిసిస్ట్ లక్ష్మణ్ వ్రాసిన అగణిత గుణగనుడు పాట పోస్టర్ మరియు పాటను ఆవిష్కరించారు.ఈ పాట సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇటువంటి పాటలు ఇప్పటివరకు వందకు పైగా రాశానని తను రాసిన మొదటి పాట ప్రేమలోన పడితే ఇంతేనా అనే పాట ప్రేమ పక్షులు అని షార్ట్ ఫిలిం ద్వారా విడుదలైందని మొదటి అవకాశం కల్పించిన తన మిత్రుడు ఎస్కే భాష మరియు బెస్ట్ యూత్ ఫ్రెండ్స్ కి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. నాటి నుండి నేటి వరకు సుమారు వంద పాటలు పైగా రాశానని ఆదివారం శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ వ్రాసిన రచనల పై అగనిత గుణగనుడు అనే పాట రాయటం ఎంతో సంతోషంగా ఉందని సహకరించిన కత్తిమండ ప్రతాప్ కి ధన్యవాదాలు తెలియజేశారు, త్వరలో ( %దీజుు% )బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మరో పాట రిలీజ్ కు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా లిరిసిస్ట్ లక్ష్మణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఒరిస్సా ముంబాయి ,వరంగల్ కరీంనగర్ విజయనగరం విశాఖపట్నం విజయవాడ ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి కవులు కళాకారులు పాల్గొన్నారు.

**పాటల రచయితగా రాణిస్తున్న లక్ష్మణ్ కుమార్**





## ప్రముఖ కోజెంట్ వ - సర్వీసెస్‌కి 7 గురు ఆర్జేసి డిగ్రీ విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 24, మహా:** ప్రముఖ సర్వీసెస్ సంస్థ కోజెంట్ %వ -% సర్వీసెస్ యస్.బి.ఐ.టి లో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ కు ఆర్జేసి డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా డిగ్రీ విద్యార్థులకు యాక్సిస్ బ్యాంక్ కు అనుబంధంగా వర్చువల్ బ్యాంకర్ పోస్ట్ లకు , అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు ఆలంబనగా ఉద్యోగ కల్పన చేకూ ర్చాలనేదే తమ సంకల్పం అని ఆయన తెలిపారు.ఖమ్మం లో ఏ డిగ్రీ కళాశాలకు సాధ్యం కాని విదంగా మా కళాశాల విద్యార్థులు ప్లేసెమెంట్ సాధించడం సంతోషం కలిగిందని ఆయన తెలియజేసారు. కంపెని హెచ్ ఆర్ మేనేజర్ ప్రబీష్ ఆధ్వర్యంలో వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్ అనంతరం చివరి హెచ్. ఆర్. రౌండ్లో 7 గురు విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారని కళాశాల డైరెక్టర్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ డిగ్రీ ముగిసిన వెంటనే యాక్సిస్ బ్యాంక్ బెంగుళూరులో రిపోర్ట్ చేయాలనీ సంవత్సరానికి 260000/(రెండు లక్షల అరవై వేల రూపాయలు) ఆదాయం పొందుతారని ఆమె తెలిపారు.

09
FOLLOW: @ANNTELUGU
25-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




### మధిర స్టేషన్‌పై ఆంధ్ర ప్రభావం - తెలంగాణకు నష్టం?

**మధిర రైల్వే స్టేషన్ తెలంగాణలో ఉండి కూడా విజయవాడ డివిజన్ పరిధిలోకి వెళ్లిపోవడం వల్ల రైలు ఆపరేషన్లు పూర్తిగా ఆంధ్ర ఆధీనంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. విజయవాడ డివిజన్ పరిధిలో చేరిన స్టేషన్ల అభివృద్ధి, రైళ్ల రాకపోకలు, సౌకర్యాలు పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ ఆధీనంలోనే ఉంటాయి. దీనివల్ల భవిష్యత్తులో మధిర రైల్వే స్టేషన్ ప్రాముఖ్యత తగ్గే అవకాశముంది.**

# ఆంధ్ర ఎఫెక్ట్..!

- సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్‌కు మార్పు
- మధిర రైల్వే భవిష్యత్తుపై ప్రశ్నార్థకం
- ప్రయాణికులకు రైల్వే కొరత తప్పదా

## మధిర రైల్వే స్టేషన్‌కు ముప్పు

**ఖమ్మం - మహా:** తెలంగాణకు చెందిన ప్రముఖ రైల్వే స్టేషన్ మధిర, భవిష్యత్తులో ఆంధ్ర ప్రదేశ్ ఆధీనంలోకి వెళ్లే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం రైల్వే డివిజన్ ఏర్పాటుతో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న మధిర స్టేషన్‌ను విజయవాడ డివిజన్‌లో చేర్చాలని రైల్వే శాఖ నిర్ణయించిందని సమాచారం. దీని ప్రభావంగా మధిరలో ఆగే రైళ్ల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

### ప్రయాణికులకు ఇబ్బందులు - రైళ్ల సంఖ్య తగ్గే ప్రమాదం

ఈ మార్పుల ప్రభావంతో మధిరలో ఆగే రైళ్ల సంఖ్య తగ్గుతుందని ప్రయాణికులు భయపడుతున్నారు. ప్రతిరోజూ వేలాదిమంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, చేతిపనివాళ్లు మధిర రైల్వే స్టేషన్‌ను వినియోగిస్తారు. ప్రధానంగా హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం, చెన్నై ప్రాంతాలకు మధిర నుండి అధికంగా ప్రయాణాలు సాగుతాయి. రైళ్ల సంఖ్య తగ్గితే ప్రయాణికుల జీవితాల్లో తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. స్థానిక ప్రయాణికులు, వ్యాపార వర్గాలు, విద్యార్థులు, కార్మికులు మధిర రైల్వే స్టేషన్‌ను విజయవాడ డివిజన్‌లో చేర్చే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. మధిర ప్రజలు ఈ నిర్ణయాన్ని అంగీకరించరాదని, సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే మధిర కొనసాగాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని అంటున్నారు. మధిర నియోజకవర్గం తెలంగాణ ఉప ముఖ్యమంత్రికి సొంత నియోజకవర్గమైనప్పటికీ, ఈ మార్పుపై ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారిక స్పందన రాలేదు. మధిర రైల్వే స్టేషన్‌ను తెలంగాణ పరిధిలోనే కొనసాగించాలనే డిమాండ్ మదిర ప్రజల్లో పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రయాణికులు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.మధిర రైల్వే హక్కును కాపాడుకోవాలంటే ప్రజల పోరాటమే మార్గంఈ పరిణామాల నేపథ్యంలో మధిర ప్రజలు నిద్రలేచి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది. విజయవాడ డివిజన్ పరిధి లోకి మధిర వెళ్లకుండా కాపాడేందుకు ప్రజలంతా కృషి చేయాలి. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైల్వే ప్రయాణికుల సంఘాలు కలిసి నిరసనలు తెలపాల్సిన అవసరం ఉంది.

### వైశాఖ డివిజన్ ఏర్పాటుతో మధిర రైల్వే విభజన

**ఈ మార్పు కారణంగా మధిర రైల్వే స్టేషన్ పరిధిలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం మధిర రైల్వే సెక్షన్ దెందుకూరు- మధిర -పందిళ్లపల్లి వరకు విస్తరించి ఉంది. అయితే, తాజా నిర్ణయం ప్రకారం కొండపల్లి - మోటమర్రి వరకు విజయవాడ డివిజన్ పరిధిలోకి చేర్చారు. అంటే, మధిర సెక్షన్‌లోని 8 కిలోమీటర్ల పరిధి మాత్రమే ఇప్పుడు సికింద్రాబాద్ డివిజన్‌లో మిగిలిపోతుంది.**

# నువ్వా... నేనా

## హోరా హోరిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీపై ఉత్కంఠ.. సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి తీవ్ర పోటీ**

**శ్రీపాల్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు.. బరిలో 19 మంది అభ్యర్థులు .. నలుగురి నడుమే గట్టి పోరు**

**మొత్తం 27,797 మంది ఉపాధ్యాయ ఓటర్లు .. 27 న ఎన్నికలు**


పూల రవీందర్


నర్సిరెడ్డి


శ్రీపాల్ రెడ్డి

**మహా, భద్రాచలం:** ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ దూరంగా ఉండటం.... బీజేపీ అభ్యర్థిని నిలపడంతో ఈ ఎన్నిక చర్చనీయాంసం అయింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ లోని మొత్తం 12 జిల్లాలలో 27,797 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఈ నెల 27 న ఎన్నికలు జరగానుండగా,19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మంగళవారం సాయంత్రం తో ప్రచారం ముగియడంతో అభ్యర్థులు ఉపాధ్యాయ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన మండలి పునరుద్ధరణ తర్వాత నాల్గవ సారి జరుగుతున్న ఈ ఎన్నికలలో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూ టీ ఎఫ్ అభ్యర్థిగా మళ్ళీ పోటీ చేస్తున్నారు. పి సి సి అధికార ప్రతినిధి టీ పి ఆర్ టీ యూ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పి ఆర్ టీ యూ టీ ఎస్ తరపున పింగళి శ్రీపాల్ రెడ్డి, బీజేపీ బలపరచిన పులి సరోత్తం రెడ్డి, బి సి సంఘాలతో పాటు కొన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది.జి ఓ నెంబర్ 371, భార్యా భర్తలకు సంబంధించిన బదిలీలు, పెండింగ్ డి ఏ లు ప్రధాన ఎజెండా గా అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

### కుల రాజకీయం గట్టేక్కించేనా..?

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈసారి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బి సి సంఘాలతో పాటు మరికొన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలో నిలిచారు. గతంలో ఎమ్మెల్సీ చేసిన అనుభవం తో పాటు  పి ఆర్ టీ యూ తరపున ఎమ్మెల్సీ గా గెలిచిన రవీందర్ కు ఆ యూనియన్ కి చెందిన కొందరితో ఉన్న సంభంధాలు తన విజయానికి దోహద పడవచ్చని భావిస్తున్నారు. అయితే కొందరు ఉపాధ్యాయులు మాత్రం బి సి నినాదాన్ని వ్యతిరేకస్తున్నారు.

### త్యాగం ఫలిస్తుందా...?

తొమ్మిదిన్నర సంవత్సరాల సర్వీస్, పి ఆర్ టీ యూ తెలంగాణా రాష్ట్ర అధ్యక్ష పదవిని తృణప్రాయంగా వదిలిపెట్టి ఉపాధ్యాయుల సమస్యల సాధనకోసం పి ఆర్ టీ యూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పింగళి శ్రీపాల్ రెడ్డి గురించి ఉపాధ్యాయులు ఆలోచిస్తున్నారు. పి ఆర్ సి పెంపు కోసం కెసిఆర్ ప్రభుత్వం ఒక కమిటీ వేస్తే 7.5 శాతం పెంపు చేస్తే సరిపోతుందని కమిటీ భావించినా.... శ్రీపాల్ రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ పై వత్తిడి తెచ్చి దానిని 30 శాతానికి పెంచడం శ్రీపాల్ రెడ్డి సాధించిన గొప్ప విజయం అనే చెప్పాలి. పి ఆర్ సి పెంపు గురించి ప్రస్తావించే సమయంలో శాసన సభలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీపాల్ రెడ్డి పేరును ప్రస్తావించడమే దీనికి నిదర్శనం.సి పి ఎస్ రద్దు, హెల్త్ కార్డ్స్, సర్వీస్ రూల్స్,కే జి బి వి ఉపాధ్యాయునిలకు మినిమం టైమ్ స్కెల్, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే సి ఆర్ టీ లకు మినిమం టైమ్ స్కెల్ తో పాటు రెగ్యులరైజేషన్ గురుకులాలకు, మోడల్ స్కూల్ టీచర్స్ కు 010 ద్వారా వేతనాలు హామీలు నెరవేరుస్తామని శ్రీపాల్ రెడ్డి గట్టిగా ప్రచారం చేస్తుండటంతో శ్రీపాల్ రెడ్డి కి ఉపాధ్యాయులు బ్రహ్మారథం పట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### కులం కాదు... సమస్యల సాధన ముఖ్యం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కుల ప్రస్తావనకు తావు లేదు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ఎవరు కృషి చేస్తారో వారినే నాయకుడిగా ఎన్నుకోవాలి. ఉపాధ్యాయులలో 75 శాతం మంది పి ఆర్ టీ యూ యూనియన్ వారే. పి ఆర్ టీ యూ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి విజయాన్ని కోరి అందరు ఓటు వేయాలి. నేను ఒక బి సి ఉపాధ్యాయునిగా చెప్తున్నా.**

కే వి రమణ పిఆర్‌టీయూ
రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్

### బిసిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది పిఆర్‌టీయూనే

**పిఆర్‌టీయూ లో పనిచేసే వారికి పట్టం కడతారు. అనేక ఉపాధ్యాయుల సమస్యలు సాధించిన ఘనత పి ఆర్ టీ యూ ది. బి సి లకు పిఆర్‌టీయూ ఇచ్చిన ప్రాధాన్యత ఏ యూనియన్ ఇవ్వలేదు. ప్రస్తుతం పోటీ చేస్తున్న ఒక బి సి అభ్యర్థి గతంలో పి ఆర్ టీ యూ తరపున పోటీ చేసి ఎమ్మెల్సీ గా గెలిచారు.**

డి. వెంకటేశ్వరావు.. పి ఆర్‌టీయూ
రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్